December 2017 డిసెంబరు 2017

*Rights without duties make anarchy Duties without rights make slavery* - Francis Bacon

# విజిలెంట్

A Monthly Journal of SBISUHC

*Eternal Vigilance is the price of liberty* - Jawaharlal Nehru

## రాజమహేంద్రవరం మాడ్యూలు జనరల్ మీటింగ్




**కొ**త్తగా ఏర్పాటైన రాజమహేంద్రవరం మాడ్యూలు జనరల్ మీటింగ్ డిసెంబర్ 29 న రాజమండ్రి మెయిన్ బ్రాంచి ఆవరణలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా ఎస్.బి.ఐ.స్టాఫ్ ఫెడరేషన్ అధ్యక్షులు, మన యూనియన్ జనరల్ సెక్రెటరీ కా॥ వి.వి.యస్.ఆర్. శర్మ మరియు ప్రెసిడెంట్ కా॥ఎన్.రాధాకృష్ణన్ విచ్చేశారు. హెడ్ క్వార్టర్స్ డిజిఎస్ కా॥ ఆర్. నరేంద్ర కుమార్, విజయవాడ, విశాఖపట్నం మాడ్యూల్ లకు సంబంధించి డిజిఎస్‌లు వైస్ ప్రెసిడెంట్స్, అసిస్టెంట్ ట్రెజరర్స్, ఏ.జి.ఎస్‌లు, మరియు రీజనల్ సెక్రెటరీలు అతిధులుగా హాజరయ్యారు.

సభకు రాజమహేంద్రవరం మాడ్యూలు వైస్ ప్రెసిడెంట్ కామ్రేడ్ బి. త్రిమూర్తులు అధ్యక్షత వహించారు. సభాధ్యక్షులు మాట్లాడుతూ కొత్త మాడ్యూలు సభ్యులలో నూతన ఉత్సాహాన్ని నింపిందని తూర్పు గోదావరి జిల్లా కార్యకర్తలు, సభ్యులు మరియు నాయకులు ఈ మాడ్యుల్ ని సర్కల్ లోనే అగ్రగామిగా నిలిపేందుకు అవిరళ కృషి చెయ్యాలని తెలిపారు.

జనరల్ సెక్రెటరీ కా॥ వి.వి.యస్.ఆర్. శర్మ మాట్లాడుతూ డిసెంబర్ 23 , 24 తేదీలు యూనియన్ చరిత్ర లోనే ప్రముఖమైన రోజులని, ఆ తేదీలలో హైదరాబాద్‌లో జరిగిన యూనియన్ వర్కింగ్ కమిటి సమావేశంలో కొత్తమాడ్యూలుగా రాజమహేంద్రవరం మాడ్యూలు ఏర్పాటు అయిందని తెలిపారు. అసోసియేట్ బ్యాంకుల విలీనం తర్వాత వేల మంది నూతన సభ్యులు యూనియన్ లో చేరారు. వారితో కలిపి మొత్తం 8130 మంది నూతన సభ్యుల ప్రవేశానికి ఈ సమావేశంలోనే కార్యవర్గం తన ఆమోదాన్ని తెలిపిందని వెల్లడించారు. ఇదొక చారిత్రాత్మక ఘట్టంగా ఆయన అభివర్ణించారు. 1958 లో ఎస్‌బిఐ స్టాఫ్ యూనియన్ ఏర్పాటు అయిన తర్వాత ఏ సందర్భంలో కూడా ఇంత పెద్ద మొత్తంలో మెంబర్షిప్ యూనియన్‌లోకి రాలేదని, ఇది నిజంగా ఎంతో హర్షించదగ్గ పరిణామం అని సభ్యుల హర్షధ్వానాల మధ్య తెలిపారు. ఇ-అసోసియేట్ బ్యాంకుల సభ్యులు ఎస్‌బిఐ స్టాఫ్ యూనియన్ లో సభ్యులుగా చేరడం అనే అంశం అన్ని చోట్ల నల్లేరుపై నడకలా సాఫీగా జరగలేదని మన సభ్యులు, నాయకులు రంగంలోకి దిగి ఎంతో శ్రమతో పరిస్థితిని సమర్ధవంతంగా ఎదుర్కొన్నారని తెలిపారు.

ప్రస్తుతం మరియు భవిష్యత్తులో ట్రేడ్ యూనియన్ల స్థితిగతులపై ఆయన వ్యాఖ్యానించారు. కొత్త సభ్యులు యూనియన్ కార్యకలాపాల్లో సంపూర్ణ నిబద్ధతతో, ఉత్సాహంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఇ-అసోసియేట్ బ్యాంక్ ఎంప్లాయీస్ కి లోన్లు మరియు అడ్వాన్సుల విషయంలో, ఎస్‌బిఐ ఎంప్లాయీస్‌తో సరిసమానంగా బెనిఫిట్లు తీసుకొచ్చామని ఇది అల్ ఇండియా ఎస్‌బిఐ స్టాఫ్ ఫెడరేషన్ సాధించిన ఘన విజయం అని తెలియజేశారు.



**గురువులు చిత్తాపహారులు కావాలి కానీ, విత్తాపహారులు కారాదు.**



ఉద్యోగుల సంక్షేమానికి యూనియన్ కట్టుబడి ఉందని వారికి లబ్ధి చేకూర్చే ప్రతి అంశాన్ని పరిశీలించి సరైన ప్రతిపాదనలతో యాజమాన్యంతో చర్చించి ఫలాలు వారికి అందించడమే యూనియన్ విద్యుక్త ధర్మమని చెప్పారు. వేతన సవరణకు సంబంధించి ఇండస్ట్రీ పరిధిలో యూనియన్లతో జరుగుతున్న చర్చల్లో కేంద్ర ప్రభుత్వ వైఖరివల్ల ప్రతిష్టంభన ఏర్పడిందని దానిని అధిగమించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ఎఫ్ఆర్‌డిఐ బిల్లు దాని పర్యవసానాల గురించి సంక్షిప్తంగా వివరించారు.

గతంలో ఆర్థికంగా పటిష్టమైన ఎన్నో దేశాలు ఆర్థిక సంక్షోభానికి గురై విలవిలలాడినపుడు భారతదేశం మాత్రం తొణకలేదని, అందుకు కారణం దేశంలో ప్రభుత్వరంగ బ్యాంకులు సుస్థిరంగా పనిచేయడమేనని చెప్పారు. ఆ సుస్థిరత వెనుక దేశ ప్రజల విశ్వాసం మరియు అపారమైన నమ్మకం దాగివుందని తెలిపారు. దేశంలో అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వరంగ బ్యాంకింగ్ పై అత్యంత విశ్వాసంతో దాచుకున్న ధనం లక్షల కోట్లు వుందని చెప్పారు. ట్రేడ్ యూనియన్లు బాధ్యతాయుతంగా పనిచేయడం కూడా ప్రభుత్వరంగ బ్యాంకుల విజయంలో ఒక కీలకాంశం అని వివరించారు.

ప్రస్తుతం మన యూనియన్ సుమారు ఇరవై వేలమంది సభ్యులతో అత్యంత పటిష్టంగా ఉందని, పూర్వ అసోసియేట్ బ్యాంకుల ఉద్యోగులు వచ్చి కలవడంతో ఎస్‌బిఐ స్టాఫ్ యూనియన్ సభ్యత్వం విశేషంగా పెరిగిందని ఇది ఎంతో శుభ పరిణామం అని చెప్పారు.

అంగరంగవైభవంగా జరిగిన ఈ సమావేశంలో మన ప్రియతమ జనరల్ సెక్రెటరీ కామ్రేడ్ వి.వి.యస్.ఆర్.శర్మ రాజమహేంద్రవరం మాడ్యూలు నూతన నాయకులను హర్షధ్వానాల మధ్య సభ్యులకు పరిచయం చేయడం జరిగింది.

మన యూనియన్ అధ్యక్షులు కామ్రేడ్ ఎన్.రాధాకృష్ణన్ మాట్లాడుతూ నోట్ల రద్దు సమయంలో కేంద్ర ప్రభుత్వ సూచనలకు అనుగుణంగా స్టేట్ బ్యాంక్ ఉద్యోగులు ఎంతో సమర్థవంతంగా పని చేసి ఎస్‌బిఐకి పరిణితి చెందిన బ్యాంక్ గా జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు తెచ్చారని చెప్పారు. రాజమహేంద్రవరం మాడ్యూల్ ఏర్పాటే ఒక చారిత్రాత్మక ఘట్టం అని ఎంతో అనుభవజ్ఞులైన నాయకులతో ఇది తొణికిసలాడుతోందని ఈ మాడ్యూల్ సర్కిల్ లోనే కీలక స్థానాన్ని సంపాదించుకోవాలని ఆకాంక్షించారు.

విజయవాడ మాడ్యూల్ డిజిఎస్ కా॥ పి.ఎల్.ప్రకాష్ మాట్లాడుతూ యూనియన్ కార్యకలాపాలలో తూర్పు గోదావరి జిల్లా ప్రత్యేకతని చాటుకుంటుందని అన్నారు. రాజమహేంద్రి ఎన్నో యూనియన్ ప్రముఖ సమావేశాలకు కేంద్ర బిందువైందని ఇక్కడి నాయకత్వ పటిమ చాలా గొప్పదని నేడు అది కొత్త మాడ్యూల్ గా ఏర్పాటయి మరింత వన్నె తెచ్చుకుందని చెప్పారు.

విజయవాడ మాడ్యూల్ వైస్ ప్రెసిడెంట్ కా॥ భవాని ప్రసాద్ మాట్లాడుతూ పాత తరం, నూతన తరం నాయకులతో నేడు రాజమహేంద్రవరం మాడ్యూల్ నాయకత్వం సమతూకంతో ఉందని ఈ కొత్త మాడ్యూల్ సర్కిల్ లోనే అగ్రగణ్యత పొందుతుందని చెప్పారు.

విశాఖపట్నం మాడ్యూల్ డిజిఎస్ కా॥ ఎన్. సాంబశివరావు మాట్లాడుతూ విశాఖ మాడ్యూల్‌కు ఆది నుండి తూర్పు గోదావరి జిల్లాతో ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. యూనియన్ ఎల్లవేళలా సభ్యుల ఉన్నతిని కోరుకుంటుందని అందుకు అన్ని విధాలా వారికి ప్రోత్సాహాన్ని అందిస్తుందన్నారు.

విశాఖపట్నం మాడ్యూల్ వైస్ ప్రెసిడెంట్ కామ్రేడ్ జె.యస్.ఆర్.కె.కుమార్ మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటైన రాజమహేంద్రవరం మాడ్యూలు యూనియన్ చరిత్రలో ఒక ప్రత్యేకతను సంతరించుకొన్నదని ప్రశంసించారు.

రాజమహేంద్రవరం మాడ్యూల్ డిజిఎస్ కా॥ జి.వి.ప్రసాద్ మాట్లాడుతూ రాజమహేంద్రవరం మాడ్యూల్ కి గతంలో ముప్పయి వసంతాలు విశాఖపట్నం మాడ్యూల్ తోనూ ఆరు సంవత్సరాలుగా






విజయవాడ మాడ్యూల్ తోనూ అనుబంధం ఉందని చెప్పారు. ఈ నూతన మాడ్యూల్‌కు అందరి ఆశీర్వాదాలు కావాలని కోరుతూ తూర్పు గోదావరి జిల్లా పాతతరం నాయకుల శైలి, నాయకత్వ పటిమ, పరిణతి గురించి శ్లాఘించారు. నేడు రాజమహేంద్రవరం మాడ్యూల్ ఏర్పాటు చూసి పాత, కొత్త తరం నాయకులు, సభ్యులంతా ఉత్సాహంతో ఉన్నారని అన్నారు.

ఈ సమావేశంలో మాట్లాడిన నాయకులంతా రిటైర్ కాబోతున్న విజయవాడ మరియు విశాఖపట్నం మాడ్యూల్ సబ్ స్టాఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కామ్రేడ్ ఆడమ్ రాజు సేవలను ప్రశంసించారు. ఆడమ్ రాజు లాంటి నమ్మకస్తులైన కార్యకర్తలు యూనియన్‌కు అరుదుగా లభిస్తారని తెలియజేశారు. యూనియన్ పనులను సొంత పనుల్లా ఎంతో నిబద్ధతతో ఆయన చేస్తారని, యూనియన్ పట్ల ఆయన అంకితభావం, ముఖ్యంగా సమ్మె సమయాలలో ఆయన పాత్ర చిరకాలంగా అందరి ప్రశంసలు పొందిందని, ఆయన రిటైర్మెంట్ తో మంచి కార్యకర్తను యూనియన్ కోల్పోతుందని చెప్పారు. కామ్రేడ్ ఆడమ్ రాజు సామాజిక సేవా కార్యక్రమాలలో నిరంతరంగా పాల్గొంటున్నారని అలాగే పదవీ విరమణ తరువాత కూడా వారి జీవనం మరింత ఉత్సాహభరితంగా సాగాలని ఆకాంక్షించారు. అనంతరం జనరల్ సెక్రటరీ, ప్రెసిడెంట్ మరియు మూడు మడ్యూళ్ళ నాయకులు కా॥ ఆడమ్ రాజు దంపతులను ఘనంగా సత్కరించారు.

ఏజిఎస్ కామ్రేడ్ డి.ఎస్.పేరి శాస్త్రి వందన సమర్పణ చేస్తూ నాటి సమావేశం జనరల్ బాడీని తలపించే విధంగా మూడు మాడ్యూళ్ళు మరియు హైదరాబాద్ హెడ్ క్వార్టర్స్ నుండి వచ్చిన నాయకులతో సుమారు 600 మంది పైచిలుకు సభ్యులతో జరగడం సభ్యులలో, నాయకులలో కొత్త ఉత్సాహాన్ని తీసుకువచ్చిందని చెప్పారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా తమ ధన్యవాదములు తెలిపారు.

## VIGILANT - CARTOON




గ్రంథములోని ఆధారములు కావు ప్రధానం ఆదర్శాలు ప్రధానం.

## సత్ఫలితాలనివ్వని ప్రభుత్వరంగ బ్యాంకుల నిర్బంధ విలీనాలు

ప్రభుత్వరంగ బ్యాంకుల మొండి బాకీల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం కొత్త యంత్రాంగాన్ని సిద్ధం చేస్తోంది. బ్యాంకుల్లో శిఖరాగ్ర స్థాయి ఉన్నతాధికారులను ఎంపిక చేయడానికి బ్యాంకుల బోర్డు బ్యూరో ఏర్పాటయింది. మొండి బకాయిల వసూలును వేగవంతం చేయడానికి సింగిల్ లీగల్ విండోలా పనిచేసే ఇన్‌సాల్వెన్సీ మరియు దివాలా కోడ్‌ను కూడా రూపొందించారు. ఈ ఏర్పాట్లన్నీ సత్ఫలితాల నివ్వడానికి కొంతకాలం పట్టినప్పటికీ అవి సరైన దిశలో తీసుకున్న చర్యలేనని చెప్పవచ్చు. అయితే నెటవర్త్ బాగా క్షీణించిన ప్రభుత్వరంగ బ్యాంకులకు అదనపు మూలధనం సమకూర్చే విషయంలో మాత్రం ప్రభుత్వం నత్తనడక నడుస్తోంది. ప్రభుత్వ రంగ బ్యాంకుల నిరర్థక ఆస్తుల భారం లక్షల కోట్లలో ఉంటే వాటికి అదనపు మూలధనం సమకూర్చడానికి తీసుకున్న చర్యలు అంతంత మాత్రంగానే వున్నాయి. అదనపు మూలధనం సమకూర్చడానికి బదులు ప్రభుత్వం బ్యాంకుల విలీన ప్రక్రియను మరింత వేగవంతం చేయడం ద్వారా ప్రభుత్వరంగ బ్యాంకుల సంఖ్యను బాగా తగ్గించాలనే ప్రయత్నాలు చేస్తోంది.

ప్రభుత్వరంగ బ్యాంకుల విలీనాల ద్వారా భారీ బ్యాలన్స్ షీట్స్ కల్గిన పెద్ద బ్యాంకులు ఏర్పాటైతే అవి నిరర్థక ఆస్తులకు అవసరమైన ప్రొవిజనింగ్ చేయగలగడమే కాకుండా పారిశ్రామిక సంస్థలకు భారీ రుణాలను సమకూర్చడం ద్వారా దేశ ఆర్థికాభివృద్ధి వేగవంతం కావడానికి దోహదం చేస్తాయని ప్రభుత్వం ఆశిస్తోంది. కానీ బలహీనమైన బ్యాంకును పటిష్ఠంగా ఉన్న బ్యాంకుతో విలీనం చేయడం ద్వారా విలీనం కంటే ముందున్న పరిస్థితితో పోలిస్తే బలహీనపడిన పెద్ద బ్యాంకు ఒకటి ఏర్పాటవుతుంది. అంతేకానీ ఆశించిన ఫలితాలు రావని నిపుణులు భావిస్తున్నారు.

భారతీయ స్టేట్ బ్యాంక్‌లో ఐదు అనుబంధ బ్యాంకుల విలీన అనుభవాన్ని పరిశీలిస్తే ఈ విషయం తేటతెల్లమౌతుంది. ఈ అనుబంధ బ్యాంకులు 2016-17 ఆర్థిక సంవత్సరం మార్చి క్వార్టర్‌లో రూ.5,792 కోట్లు, మొత్తం సంవత్సరానికి రూ.10,243 కోట్లు నష్టాలనార్జించాయి. విలీనం ఫలితంగా ఎస్.బి.ఐ స్టాండ్ అలోన్ నికరలాభం రూ.10,484 కోట్లు కాగా కన్సాలిడేటెడ్ నికరలాభం రూ.241 కోట్లకు పడిపోయింది. దీనివల్ల ప్రభుత్వ ఖజానాకు లభించే డివిడెండును రిజర్వుల నుండి చెల్లించవలసివచ్చింది. ఈ ఫలితాల వెల్లడి తరువాత స్టాక్ మార్కెట్‌లో ఎస్.బి.ఐ. షేరు విలువ 4.6శాతం పతనమైంది. విలీనం తరువాత ఎస్.బి.ఐ. అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం కూడా పటిష్ఠమంతమైన బ్యాంక్‌గా తయారవుతుందని ఆర్థికశాఖామాత్యులు అరుణ్‌జైట్లీ వెల్లడించిన ఆశాభావం ఇంకా ఋజువు కావల్సివుంది.

2008లో సంభవించిన ఆర్థిక సంక్షోభం తరువాత ఆర్థికంగా బాగా పటిష్ఠమంతమైన పెద్ద బ్యాంకులే ఆర్థిక వ్యవస్థకు స్థిరత్వాన్నిస్తాయని కొంతమంది నిపుణులు భావించారు. అయితే స్థానికంగా బాగా వేళ్ళూనుకున్న చిన్న బ్యాంకులకే తాము కార్యకలాపాలు నిర్వహిస్తున్న ప్రాంతీయ పరిస్థితులపట్ల మంచి అవగాహన ఉంటుంది. చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు పరపతి సౌకర్యం కల్పించడం ద్వారా ఆ బ్యాంకులే ఉపాధికల్పనకు, ఆర్థికాభివృద్ధికి ఎక్కువగా తోడ్పడుతాయని కూడా ఆచరణలో తేటతెల్లమైంది. ప్రభుత్వరంగ బ్యాంకులకు సరిపడా అదనపు మూలధనం సమకూర్చకుండా తప్పుకునేందుకు బ్యాంకుల విలీనం జరపడమన్నది సమస్యకు సరైన పరిష్కారచర్యలు తీసుకోకుండా వాయిదా వేయడమే అవుతుంది. దానివల్ల వ్యాధి నయం కాకపోగా మరింత ముదిరే ప్రమాదముంది. నిజంగా వాణిజ్య అవసరాల నిమిత్తం జరిగే విలీనాలకూ, ఎలాంటి వాణిజ్యపరమైన కారణాలు లేకపోయినా ఇతరేతర కారణాలవల్ల జరిగే విలీనాలకూ మధ్య ఉండే తేడాను ఎస్.బి.ఐ.గ్రూపులో రెండు దశల్లో జరిగిన విలీనాలను చూసి తెలుసుకోవచ్చు. మొదటి స్టేట్ బ్యాంక్ ఆఫ్ సౌరాష్ట్ర, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండోర్‌ను నిజమైన వాణిజ్యపరమైన కారణాల దృష్ట్యా ఎస్.బి.ఐ.లో విలీనం చేశారు. కానీ ఆ తరువాత మిగిలిన ఐదు అనుబంధ బ్యాంకులను కేవలం ప్రభుత్వరంగ బ్యాంకుల సంఖ్యను తగ్గించడానికే విలీనం చేశారు. అందువల్లే రెండవదశ విలీనం తరువాత మాతృసంస్థ విలీనం ముందుకంటే లాభాల పరంగా బలహీనపడింది.

విలీనం సరైన పరిష్కారం కాదనుకుంటే మరి సరైన పరిష్కారం ఏమిటనే ప్రశ్న తలెత్తుతుంది. ప్రభుత్వరంగ బ్యాంకులకు గుదిబండలా తయారైన నిరర్థక ఆస్తుల దృష్ట్యా సమస్యను విశ్లేషిస్తే భారీ రుణాలు మంజూరు చేసే ముందు ప్రాజెక్టును నిశితంగా అధ్యయనం చేసి రిస్క్‌ను సరిగా మదింపు వేయగల వృత్తి నైపుణ్యం గల మేనేజర్ల ఆధ్వర్యంలో బ్యాంక్ కార్యకలాపాలు కొనసాగితే నిరర్థక ఆస్తుల సమస్యను పరిష్కరించడం సాధ్యమౌతుంది. అలా కాకుండా రాజకీయ ప్రేరిత కారణాలకు లోబడి ప్రాజెక్ట్ వ్యయాలను ఎక్కువగా చూపించి సరైన అసెస్‌మెంట్ చేయకుండా రిస్క్ కవరేజి కూడా లేకుండా రుణాలు మంజూరు చేసినందువల్లే బ్యాంకుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతోంది. ఆశ్రిత పెట్టుబడిదారీ విధానం, ప్రభుత్వరంగ బ్యాంకుల మొండి బకాయిలు రెండూ నాణేనికున్న బొమ్మ, బొరుసులాంటివి. ప్రభుత్వరంగ బ్యాంకుల యాజమాన్య సంస్కృతిని మార్చి వృత్తి నిపుణులను ప్రోత్సహిస్తే సత్ఫలితాలను సాధించడం సాధ్యమే. కాని ఈ మార్పు తేవడానికి విలీనాలతో అవసరమే లేదు.

## BANKS, TOO, NEED GROWTH TO SUSTAIN

The RBI's financial stability report for December 2017 brings more bad news than good. The bad news is non-performing assets are rising as a proportion of total assets for the entire banking universe and, in a break from the past, faster for private banks. Credit growth is feeble. Gross fixed capital formation as a proportion of GDP, in current prices, is below 27%. The number of new projects in the pipeline is on the decline. The good news is that the government has announced a huge infrastructure spending programme, the Bharat Mala, and significant recapitalisation of public sector banks. This, the RBI hopes, would lift sentiment, along with coordinated growth in the US, Europe and Japan, leading to faster export growth, Moody's rating boost for India and India's rise in the World Bank's ease of doing business rankings.

Demonetisation has contributed to the bloating of the stock prices. Earnings per share have worsened, even as those for Asia-Pacific have improved, notes the RBI. Price-earning ratios have soared, taking the shine off the recent bounty of capital market offerings that ended a famine of public issues but has left investors holding expensive shares whose prices are unlikely to be sustained by earnings, once the artificial boost to liquidity is drained from the system. While foreign funds have crowded into the debt market, regulatory hurdles to long-term funds such as pension and insurance funds investing even a relatively small portion of their large corpus in high-yield corporate bonds has led to both higher stock prices and rising spreads between investment-grade paper and the rest. The time is ripe for a concerted push by the government to deepen and widen the market for debt.

Stressed banks can hinder growth, but stronger banks, by themselves, cannot trigger an investment boom. That has to be provided externally. The government has to deliver on its investment plans and work hard to revive the public-private partnership model, with more sustainable contracts. A lot rides on the allocation for capital formation in the forthcoming Budget.

*Courtesy :* **Economic Times**

## CALCIUM COULD BE THE ANSWER TO A GOOD NIGHT'S SLEEP

Calcium has been known long as good for our bones, but it might also be the key to a good night's sleep, says a new study, unveiling a new theory how sleep works. The study showed that sleep depends on the activity of calcium inside neurons. Moreover, it was also revealed that a mechanism regulated by calcium ions is indeed responsible for controlling the sleep duration.

The study, published in the journal Neuron, contributes to the understanding and treatment of sleep disorders like insomania and sleep apnea and other associated neuro-degenerative diseases. Over a life time the amount of sleep needed gets gradually reduced, in both animals and humans.

Sleep allows the body to recover from the effects of daily life, such as removing waste products from the brain and restoring the immune system, and may use the time to process experiences and lay down long-term memories. However, the fundamental reasons for sleep and the mechanisms by which sleep duration is regulated remain largely unknown.

"Although sleep is a fundamental physiologic function, its mechanism is still a mystery," said corresponding author.

The team developed a computational model of sleep and identified seven genes responsible for causing mice to stay awake or fall asleep. The research group then tested their predictions against 21 different genetically modified mouse types. Out of the 21, seven exhibited significant changes in sleep duration. In addition, the research group also showed that the inflow of calcium ions into neurons is required for mice to fall asleep and that pumping calcium ions out of neurons is required for mice to wake up.

"Sleep is one of the most fundamental physiological functions. From flies to humans, it seems that most animals sleep, but we still know so little about the molecular processes by which sleep duration is regulated".

In addition to becoming new molecular targets for sleep drugs, the genes we have identified could also become targets for drugs that treat certain psychiatric disorders that occur with sleep dysfunction, the researchers suggested.

## WOW-WOMAN OF WONDER



**Dr. S. PADMAVATI**

The India's first & oldest woman heart specialist; the Goddess of Cardiology.

The strong lady has just celebrated her birthday. And it is not any old birthday. She has just celebrated her 100th birthday.

She is the first Women Cardiologist of India in 1954. Her father and older brother were barristers and she grew up in Mergui. She had done many researches on high blood pressure, rheumatic heart disease, coronary artery and has many publications to her credit.

She bagged many awards to her credits. She is first Indian woman cardiologist to setup the first ever Cardiology Clinic in India. She developed the first Cardiology department in an Indian Medical College. She founded India's first Heart Foundation to spread awareness about diseases of the heart.

Her Journey will define the Monument of Woman's Establishment and Achievemnet

Dr. Padmathi Sivaramakrishna Iyer, 100, is the Director of the National Heart Institute, Delhi and the Founder President of the 'All India Heart Foundation'.

A recipient of the Padma Vibhushan, the country's second-highest civilian award, and Padma Bhushan, Padmavati not only trained herself in cardiology from the UK and the US in the late '40s and the early '50s, but also taught several of India's best cardiologists, notes Seth. "She is profoundly knowledgeable. She created the whole concept of heart treatment in India from scratch," he adds.

"I have seen the world of cardiology grow under my eyes," says Padmavati, seated in her office in the hospital. The cardiology veteran has many firsts to her credit: she is India's first woman cardiologist; she set up the country's first cardiology clinic; she created the first cardiology department in an Indian medical college; she founded India's first heart foundation meant to spread awareness about diseases of the heart.

Born in Burma (now called Myanmar) in 1917, on the year of the October and she grew up in Mergui, near the oil fields of Burma. A brilliant student, she stood first in the province in her final school examination. Thanks to her exemplary performance, her "local school" was "upgraded", she remembers.

And then she went on to study medicine at the Rangoon Medical College where she was the first female student. The young maverick completed her MBBS magna cum laude, earning the best outgoing student medal and several other distinctions.

**Matters of the Heart**

She joined Johns Hopkins University in the US to train under Dr Helen Taussig who performed the first surgeries on blue babies — children born with a congenital defect of the heart — which was a milestone in modern cardiology. Having finished her stint at Johns Hopkins, Padmavati went to study under Dr Paul Dudley White at the Harvard Medical School in Boston for the next four years. White is widely regarded as the father of modern cardiology. She also studied in Sweden before returning to India in the early 1950s. She points out that it was Swedish scientists who pioneered the concept of the echocardiogram (used for scanning movements of the heart), drawing inspiration from equipment used in deep-sea diving.

"I missed my parents a lot. I came to Delhi and started staying with my sister [ Janaki] whose husband was a career diplomat," Padmavati says.

**India Calling**

She had plans to return to the US to start her practice, but she decided to try her luck in India — she sought an appointment with Rajkumari Amrit Kaur, the then health minister, who offered her a lecturer's position at Delhi's Lady Hardinge Medical College. She accepted the offer.

"Lady Hardinge used to be a primitive place then. They had only girls. There were no male patients at that time." she says, emphasising that she was enamoured of the "Gandhian qualities" of the leaders and ministers of the time. Within a year of joining, in 1954, she was promoted to professor of medicine and she also set up north India's first catheterisation lab, which housed diagnostic imaging equipment for inspecting the arteries and chambers of the heart for abnormalities.

**Mission Possible**

After retirement from government service in 1981, she helped set up the National Heart Institute (NHI) in Delhi. As director, she had no doubts about her role: to promote research and spread awareness about diseases of the heart. She has been founder-director of the All India Heart Foundation, "a sister concern of NHI" since 1962. In India's rural areas, the foundation holds "heart camps" to familiarise people with the disease and its causes. It was India's — and Asia's — first exclusive heart institute; its rich successor Escorts Hospital was built in 1988. According to WHO, 17.3 million people died

worldwide from cardiovascular diseases in 2008. Of this, 80% of deaths take place in low- and middle-income countries, especially in India, which accounts for 21% of the world's disease burden.

She finds it heartening that though heart diseases are on the rise in India due to a variety of reasons, technology and biochemistry have shown rapid growth in combating the menace. "I still touch and use my eyes and ears to treat patients, but I have to know technology, too. You can't stop the march of technology," declares Padmavati, who says she attends at least two global heart conferences a year to keep herself "updated".

As regards the use of medicines to treat heart ailments, this renowned cardiologist, who is also an expert in non-invasive surgery, says, **"Treat medicines as your servant. You shouldn't let them become your master."** Padmavati sees patients 12 hours a day for five days a week. It helps her that she is a polyglot who speaks Hindi, Tamil, Burmese, a smattering of German and French besides Telugu and Mayalayam, she says. "I never married, but I never felt bad about it either because I am always busy with patients and my research," sums up Padmavati whose paternal grandmother lived up to 103. She attributes her longevity to genes, luck and hard work.

**Age is just a number, and she is a living testimony of that statement.lets take inspiration.**

**K. Shravya Rav,** Vigilant Committee Member

## విరాళాలు

| పేరు | బ్రాంచి | విరాళం |
|---|---|---|
| వై.జయశ్రీ | తాడిపత్రి | 5,000/- |
| ఎమ్.జయచంద్రన్ | పెనుమూరు | 2,116/- |
| ఎమ్.దామోదర | పిచ్చటూర్ | 2,116/- |
| షేక్ ఖలీలుల్లా | పాకాల | 2,048/- |
| ఎమ్. జయచంద్ర | బంగారుపాలెం | 2,000/- |
| బి.ప్రసాద్ | మదనపల్లి | 1,116/- |
| టి. బాబురావు | కొత్తపేట | 1,116/- |
| ఎన్.కె.హేమలత | పెనుమూరు | 1,116/- |
| పి. సురేందర్ లాల్ | బండ్లగూడ | 1,000/- |

యూనియన్‌పై అభిమానంతో విరాళాలనందించిన ఈ కామ్రేడ్లందరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.

## BANKING UPDATES

- Banks may come under regulatory scrutiny for imposing disproportionate penal charges on customers for shortfall in maintenance of minimum balance in savings bank accounts. Most banks have fixed penal charges for non-maintenance of minimum balance in SB accounts at an average rate of 6.5 per cent of every month's shortfall, which is equivalent to a penal rate of 78 per cent per annum.
- The Financial Resolution and Deposit insurance (FRDI) Bill provides for the Creation of a Financial Resolution Corporation, which is expected to be empowered to from time to time and spell out the ceiling for depositors' monies that would get protected. The FRDI Bill and the controversy over possible use of depositors' money in 'bail-in' has unnerved depositors and shaken their trust in banks.

## FASCINATING FACTS

- 11% of people are left handed.
- August has the highest percentage of births.
- The average person falls asleep in 7 minutes.
- Lemons contain more sugar than strawberries.
- 8% of people have an extra rib.
- 85% of plant life is found in the ocean.
- Rabbits like licorice root.
- The Hawaiian alphabet has 13 letters.
- 'Topolino' is the name for Mickey Mouse Italy.
- A lobster's (an animal that lives in the sea) blood is colorless but when exposed to oxygen it turns blue.
- The longest recorded flight of a chicken was 13 seconds.
- Birds need gravity to swallow.
- The most commonly used letter in the alphabets is E.
- The 3 most common languages in the world are Mandarin Chinese, Spanish and English.
- Disneyland opened in 1955
- The 1st full length animated film was released by Disney Studios in 1937 (it was Snow White and the seven dwarfs)

## e-CIRCULARS ISSUED DURING NOVEMBER - 2017

IMPLEMENTATION OF THE REVISED MONTHLY AVERAGE BALANCE (MAB) REQUIREMENT WEF 01/10/2017.
NBG/PBU/LIMA-MISC/22/2017 - 18 DATED 01/11/2017

GREEN CHANNEL COUNTER (GCC): DAILY COMBINED LIMIT OF RS.40,000/- FOR CASH WITHDRAWAL AND FUND TRANSFER TRANSACTIONS
NBG/AC-NBG-GCC/2/2017 - 18 DATED 02/11/2017

AMENDMENT TO MASTER DIRECTION (MD) ON KYC
R&DB/OPS-KYC/5/2017 - 18 DATED 03/11/2017

STAFF: MISCELLANEOUS PAYMENT OF DEARNESS ALLOWANCE FOR THE MONTHS OF NOVEMBER, DECEMBER 2017 & JANUARY 2018
CDO/P&HRD-IR/55/2017 - 18 DATED 03/11/2017

INDIVIDUAL HOUSING LOAN SCHEME (IHLS) GROUP LIFE INSURANCE POLICY
CDO/P&HRD-IR/57/2017 - 18 DATED 08/11/2017

YONO (PROJECT LOTUS INITIATIVE) DIGITIZATION OF ACCOUNT OPENING PROCESS PERSONAL BANKING: DIGITAL SAVINGS BANK ACCOUNT
NBG/PBU/LIMA-DISABLE/23/2017 - 18 DATED 09/11/2017

PBBU: NEW PRODUCT INSTA DIGITAL SAVINGS ACCOUNT ON YONO (PROJECT LOTUS INITIATIVE)
NBG/PBU/LIMA-SB/24/2017 - 18 DATED 09/11/2017

STAFF: MISCELLANEOUS MEDICAL REIMBURSEMENT SCHEME
CDO/P&HRD-IR/58/2017 - 18 DATED 10/11/2017

PERSONAL BANKING: CENTRAL GOVERNMENT SALARY PACKAGE (CGSP) ELIGIBILITY CRITEREA FOR 4 VARIANTS BASED ON GROSS SALARY & DESIGNATION OF EMPLOYEES
NBG/PB/C&ITU-CSP/5/2017 - 18 DATED 10/11/2017

THE PAYMENT OF BONUS (AMENDMENT) ACT, 2015 PAYMENT OF BONUS FOR THE ACCOUNTING YEAR 01.04.2016 TO 31.03.2017
CDO/P&HRD-PM/59/2017 - 18 DATED 10/11/2017

MERGER OF ASSOCIATE BANKS LOANS AND ADVANCES TO STAFF CHANGES IN RATE OF INTEREST
CDO/P&HRD-IR/60/2017 - 18 DATED 10/11/2017

GOVERNMENT & INSTITUTIONAL TIE- UP DEFENCE (DSP)/ PARAMILITARY (PMSP)/ INDIAN COAST GUARD (ICGSP) SALARY PACKAGE MASTER CIRCULAR
NBG/PB/C&ITU-CSP/6/2017 - 18 DATED 13/11/2017

STAFF: MISCELLANEOUS REPAYMENT OF CAR LOAN AFTER RETIREMENT MODIFICATION IN THE SCHEME
CDO/P&HRD-IR/61/2017 - 18 DATED 15/11/2017

MANDATORY LEARNING : GUIDELINES FOR THE YEAR 2017-18 INCLUSION OF CRM LESSONS UNDER MANDATORY LEARNING MODIFICATION IN EXISTING GUIDELINES
CDO/STU-MNDTRY LEAR/12/2017 - 18 DATED 15/11/2017

OPERATIONS IN SAVINGS BANK ACCOUNTS BY VISUALLY IMPAIRED PERSONS
NBG/PBU/LIMA-OPEN AC/25/2017 - 18 DATED 16/11/2017

YONO (PROJECT LOTUS INITIATIVE) CROSS SELLING-SBI CREDIT CARD PRODUCTS /SERVICES ON OMNI CHANNEL PORTAL/APP
NBG/PBU/MCS-MCS/42/2017 - 18 DATED 16/11/2017

YONO (INITIATIVE OF PROJECT LOTUS): CUSTOMER SUPPORT CONTACT CENTRE, COMPLAINT MANAGEMENT SYSTEM (CMS) CUSTOMER SATISFACTION (CSAT) MEASUREMENT
NBG/CS&OPS-CMS/2/2017 - 18 DATED 16/11/2017

E-ABS EMPLOYEES' PROVIDENT FUND TRUST ADVANCES & WITHDRAWALS FROM PROVIDENT FUND BALANCES
CDO/P&HRD-PPFG/62/2017 - 18 DATED 17/11/2017

KYC FUNCTIONALITY FOR CREATION OF CUSTOMER INFORMATION FILES (CIFS)/ OPENING OF ACCOUNTS
R&DB/OPS-KYC/6/2017 - 18 DATED 20/11/2017

UNDELIVERED CHEQUE BOOKS & WELCOME LETTERS
NBG/BRNWM-BRANCHES/6/2017 - 18 DATED 21/11/2017

SOCIAL SECURITY SCHEME PRADHAN MANTRI SURAKSHA BIMA YOJANA (PMSBY) REVISED CLAIM REGISTRATION PROCESS
NBG/FIMF-SSS/5/2017 - 18 DATED 21/11/2017

RUPEE PREPAID CARDS: REVISED GUIDELINE
R&DB/CS&NB-PPI/33/2017 - 18 DATED 22/11/2017

KNOW YOUR CUSTOMER (KYC) NORMS MANDATORY USE OF E-KYC FUNCTIONALITY FOR CREATION OF CUSTOMER INFORMATION FILES (CIFS)/ OPENING OF ACCOUNTS RELAXATIONS
R&DB/OPS-KYC/8/2017 - 18 DATED 27/11/2017

SWAYAM: BARCODE BASED PASSBOOK PRINTING KIOSKS "CHAMPS OF SWAYAMS" (FROM 1ST DEC'17 TO 28TH FEB'18) CAMPAIGN FOR IMPROVING MIGRATION TO SWAYAM
NBG/SWAYAM/3/2017 - 18 DATED 28/11/2017

RBI NOTIFICATION: STATEMENT ON DEVELOPMENT AND REGULATORY POLICIES – OCTOBER 4, 2017 BANKING FACILITY FOR SENIOR CITIZENS AND DIFFERENTLY ABLED PERSONS
R&DB/BOD-GB/54/2017 - 18 DATED 29/11/2017

REVISION IN INTEREST RATES ON DOMESTIC BULK TERM DEPOSITS (RUPEES ONE CRORE & ABOVE) W.E.F. 30.11.2017
CFO/IT-ALM-INTEREST/6/2017 - 18 DATED 30/11/2017

GOLD LOANS: AGRI GOLD LOAN AND PBBU GOLD LOAN MARKET VALUE AND ADVANCE VALUE OF GOLD EFFECTIVE FROM 01/12/2017
NBG/PBBU-PMD-GL/14/2017 - 18 DATED 30/11/2017

**Members may send their suggestions / contributions to the Editor, Vigilant either by post to Union Office or through e-mail ID : sbisuhc.vigilant@gmail.com**

Editor, Printed & Published by : V.V.S.R. SARMA, General Secretary, SBISUHC, C/o. SBI Buildings, Bank Street, Hyderabad-500 095.
Printed at : Mallikarjuna Press, Hyderabad - 500 029.